




# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

బుధవారం 9, అక్టోబరు 2024




# వైభవంగా శ్రీవారి గరుడసేవ



తిరుమల,8అక్టోబర్,మనం న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన మంగళవారం రాత్రి శ్రీ మలయప్ప స్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన గరుడ వాహనంపై లక్ష్మీకాసుల మాల ధరించి భక్తులకు అభయమిచ్చారు. సాయంత్రం 6.30 గంటలకు గరుడసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

గరుడ వాహనం %-% సర్వపాప ప్రాయశ్చిత్తం పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి నారాయణ ను కలిసిన టిడ్కో ఎండి



నెల్లూరు, మనం న్యూస్: రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తో టిడ్కో ఎండీ బి.సునీల్ కుమార్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. టిడ్కో ఎండీ గా బాధ్యతలు స్వీకరణ తర్వాత మంత్రి నారాయణతోమర్యాదపూర్వకంగా కలిశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు,మౌళిక వసతుల కల్పనపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి




కావలి, మనం న్యూస్, అక్టోబరు 08:: కావలి పట్టణం 33 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు బొగ్గవరపు వెంకటేశ్వర్లు (బివి) ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స పొంది ఉండగా కావలి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం కావలిలోని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు పలువురు ఉన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చర్యలు: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్ : జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. మంగళవారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల్లో , షాపుల్లో పనిచేసే బాల కార్మికులను గుర్తించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని పరిశ్రమల్లో ,షాప్స్ పై ప్రతి నెల తనిఖీలు నిర్వహించి పరిశ్రమల షాపుల యజమాను లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో షాపుల్లో బాలికల బాల కార్మికుల పనిచేస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత అధికారులు యజమానులకు భారీ స్థాయిలో అపరాధ రుసుములు విధించాలని ఆయన అధికారులు సూచించారు. పరిశ్రమల్లో గుర్తించిన బాల కార్మికులను వారిని శిశు గృహాలకు చేర్చాలని ఆయన తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, బడి మానిన పిల్లల వివరాలను తీసుకొని స్వయంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన సర్వేలో ఉన్న బాల కార్మికుల వివరాలను తనిఖీలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లాసాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వరరావు, మహిళ శిశు సంక్షేమ శాఖ డిసిపిఓ లు సమత, సుమతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కవిత రెడ్డి, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల

# ఓటరు జాబితా తయారు చేయండి

**జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**




నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో త్వరలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు జరగనున్నందున, రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కృషి చేసి ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్ నుండి రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో మన బడి - మన భవిష్యత్తు అభివృద్ధి పనుల పూర్తి, హౌసింగ్, ఈనెల 14 నుండి మొదలయ్యే పల్లె పండుగ కార్యక్రమాలు మొదల్కైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చేటువంటి అర్జీలను ఎటువంటి కారణాలు లేకుండా తిరస్కరణ చేయవద్దన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సూచించారు. త్వరలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు జరగనున్నందున రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కృషి చేసి స్థానిక ఆయకట్టు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ షాపుల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు రెండు రోజులు మాత్రమే ఉన్నందున, చివరలో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని , ఆయా ఎక్సైజ్ స్టేషన్ ల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిని సమీక్షిస్తూ, ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ పేరుతో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన పనులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్, టెక్నికల్ శాంక్షన్, ఆయా పనులను అప్లోడ్ చేయటం వంటి కార్యక్రమాలు పూర్తిచేసి సంసిద్ధంగా ఉండాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో పండుగ వాతావరణంలో పనులను ప్రారంభించాలన్నారు. అదేవిధంగా ఆయా పనుల వివరాలను గ్రామాల్లో ప్రత్యేక బోర్డుల ద్వారా ప్రదర్శించాలన్నారు. అలాగే ఇప్పటికే చేసిన పనులను ఈ కార్యక్రమంలో తిరిగి చేసినట్టుగా చూపితే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అలాగే నరేగా పనుల్లో ప్లాంటేషన్ ఫిట్టింగ్, ఫామ్ పాండ్స్ పూర్తి చేయుటకు మట్టి పనుల్లో లేబర్ కాంపౌండ్ అంటే పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా అంగన్వాడీలు, పాఠశాలల్లో మంచినీటి వసతి ఏర్పాటుకు నిధులు మంజూరైనందున ఆయా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మనబడి మన భవిష్యత్తు కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. మిగులు నిధులు ఉన్నప్పటికీ పనులు పూర్తిచేయని మండలాల నుండి అవసరమైన ఇతర మండలాలకు నిధులను బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా హౌసింగ్ లో స్టేజ్ కన్వర్షన్ల పై దృష్టి పెట్టాలని, కంప్లీషన్ దశలో ఉన్న ఇళ్లపై శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్వో లవన్న, జడ్పి ఇంచార్జి సిఇవో మోహన్ రావు, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, డిఇవో రామారావు, సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , హౌసింగ్ పిడి వేణు గోపాల్ , పంచాయతీరాజ్ ఎస్ ఇ అశోక్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భద్రతకు బలీయమైన శక్తి భారత వైమానిక దళం...

**హిందూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే పరాక్రమం..**

**వైమానిక యోధుల నిబద్ధతకు నిదర్శనం**

**92 వ ఐఎఎఫ్ దినోత్సవం నేపథ్యంలో భారత వైమానిక దళం సేవలను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

చిత్తూరు: భారత భౌగోళిక వ్యూహాత్మక ప్రకృతి దృశ్యంలో జాతీయ భద్రతకు సంబంధించి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బలీయమైన శక్తిగా ఎదిగిందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గౌరవ ప్రదమైన వైమానిక దళాల్లో ఒకటిగా రూపాంతరం చెందిందని ఆయన తెలియజేశారు.

**భారత వైమానిక దళం**

92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, మంగళవారం

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఇండియన్ ఎయిర్ ఫోర్స్ భారతదేశానికి అందిస్తున్న అసాధారణమైన భద్రతా సేవలను ఓ ప్రకటనలో కొనియాడారు.

భారత వైమానిక దళం 92 సంవత్సరాల ప్రయాణం.., దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే పరాక్రమం, ఆవిష్కరణ , తిరుగులేని నిబద్ధతకు నిదర్శనమన్నారు. 1932అక్టోబర్ 8న పురుడు పోసుకున్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (%×ూాఖీ%) జాతీయ భద్రతకు సంబంధించి, బలీయమైన స్తంభంగా నిలుస్తుందని తెలిపారు. ఈ రోజు కేవలం క్యాలెండర్‌లోని తేదీ మాత్రమే కాదనీ, ఇది శౌర్యం, త్యాగం మన ఆకాశం, దేశ సార్వభౌమాధికారం కోసం తమ జీవితాలను అంకితం చేసిన లెక్కలేనన్ని వైమానిక యోధుల అచంచలమైన నిబద్ధతకు తార్కాణం అన్నారు. %×ూాఖీ% అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌కు సహాయక దళంగా స్థాపించబడిందని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ, రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో %×ూాఖీ% దాని వృత్తిపరమైన సామర్థ్యం, కార్యాచరణ విజయానికి అంతర్జాతీయ గుర్తింపు పొందిందని తెలిపారు. 1945లో, దాని సహకారానికి గుర్తింపుగా, %×ూాఖీ% "రాయల్" అనే ఉపసర్గతో గుర్తింపు పొందిందని చెప్పారు. ఇది రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (%=×ూాఖీ%)గా మారిందన్నారు. ఈ శీర్షిక దాని సిబ్బంది ధైర్యసాహసాలకు, . నైపుణ్యానికి నిలువుటద్దమన్నారు



1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం, 1950లో గణతంత్ర స్థాపన తర్వాత, ఉపసర్గ తొలగించబడిందనీ.., ఆ దళం తిరిగి భారత వైమానిక దళంగా పిలువబడిందని గుర్తు చేశారాయన. ఈ పరివర్తన %×ూాఖీ% కోసం స్వీయ-విశ్వాసం, జాతీయ గుర్తింపు, కొత్త యుగాన్ని గుర్తించిందని ఆయన తెలియజేశారు. సంస్థ దాని సామర్థ్యాలు, వ్యూహాత్మక ప్రాముఖ్యత రెండింటిలోనూ గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. మొత్తం 689,000 మంది సిబ్బందితో, %×ూాఖీ% వైమానిక ఆధిపత్యం, ప్రపంచ సమ్మె, వేగవంతమైన గ్లోబల్ మొబిలిటీ, ఇంటెలిజెన్స్, నిఘా, కమాండ్ అండ్ కంట్రోల్‌తో సహా వైమానిక శక్తికి సంబంధించిన అన్ని అంశాలకు మద్దతుగా నిలిచేలా రూపొందించినట్లు పేర్కొన్నారు.

వరదలు, భూకంపాలు, తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయాన్ని అందించడం, విపత్తు సహాయక చర్యలలో ఈ దళం చురుకుగా పాల్గొంటోందన్నారు. విమానాలను, సిబ్బందిని ప్రభావిత ప్రాంతాలకు త్వరగా మోహరించే %×ూాఖీ% సామర్థ్యం లెక్కలేనన్ని మంది ప్రాణాలను కాపాడిందనీ, అవసరమైన సమయాల్లో దేశానికి సేవ చేయడంలో దాని నిబద్ధతను ప్రదర్శించిందని చెప్పారు. ఈ మానవతా మిషన్లు దేశ నిర్మాణంలో %×ూాఖీ% విస్తృత పాత్రను ప్రజల సంక్షేమం కోసం దాని అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. %×ూాఖీ% తన ర్యాంకుల్లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో కూడా గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. మహిళలను పోరాట పాత్రల్లోకి ప్రవేశపెట్టడం అనేది మారుతున్న సామాజిక నిబంధనలను కలుపుకుపోవడానికి %×ూాఖీ% నిబద్ధతను ప్రతిబింబించే ఒక సంచలనాత్మక పరిణామమన్నారు. అవనీ చతుర్వేది, భావనా ??కాంత్ , మోహనా సింగ్ వంటి అగ్రగామి మహిళా పైలట్‌లు అద్దాల పైకప్పులను పగలగొట్టారని ప్రసాదరావు గుర్తు చేశారు. భవిష్యత్ తరాల మహిళలను విమానయాన రక్షణలో వృత్తిని కొనసాగించడానికి ఇవి ప్రేరణగా నిలుస్తాయన్నారు. వారి సహకారం %×ూాఖీ% సామర్థ్యాలను పెంచడమే కాకుండా సాంప్రదాయకంగా పురుష-ఆధిపత్య రంగాలలో మహిళల బలం, స్థితిస్థాపకతకు నిదర్శనంగా కూడా ఉపయోగపడుతుందన్నారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తన సామర్థ్యాలను ఆధునీకరించడం, విస్తరించడం కొనసాగిస్తున్నందున, దాని స్వయం-విశ్వాసంపై దృష్టి పెట్టడం చాలా కీలకమవుతుందన్నారు. భారత ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న "ఆత్మనిర్భర్ భారత్" చొరవ, రక్షణలో స్వదేశీ ఉత్పత్తి, సాంకేతిక పురోగతి, ప్రాముఖ్యతను నొక్కి చెబుతోందన్నారు. అధునాతన విమానాలు, ఆయుధ వ్యవస్థలు, సహాయక పరికరాలను అభివృద్ధి చేయడానికి, కొనుగోలు చేయడానికి %×ూాఖీ% దేశీయ పరిశ్రమలతో సహకారాన్ని చురుకుగా కొనసాగిస్తోందని ఆయన తెలిపారు. స్వావలంబన వైపు ఈ మార్పు కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించడమే కాకుండా భారతదేశ రక్షణ తయారీ రంగాన్ని బలపరుస్తుందన్నారు, ఉద్యోగాలను సృష్టిస్తుందనీ.., ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు.

నిబద్ధత, %×ూాఖీ% స్ఫూర్తిని కలిగి ఉంటాయని, అలాగే సేవా, త్యాగం, విలువలను నిలబెట్టడానికి భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని ప్రసాదరావు తెలిపారు. భారత వైమానిక దళం పితామహుడిగా తరచుగా పిలువబడే ఎయిర్ మార్షల్ సుబ్రొతో ముఖర్జీ వంటి మార్గదర్శకుల వారసత్వం నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉందని గుర్తుచేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ, దేశం పట్ల దృష్టి, నాయకత్వం, అచంచలమైన నిబద్ధత, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందన్నారు.

భారతీయ ఆకాశాన్ని రక్షించడంలో భారత వైమానిక దళానికి పెరుగుతున్న ప్రాముఖ్యతను అతిగా చెప్పలేమన్నారాయన. స్వావలంబన, ఆధునీకరణ, మానవతావాద ప్రయత్నాలపై దృష్టి సారించడంతో పాటు భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత వైమానిక దళం సిద్ధంగా ఉందన్నారు.

# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్.**

**జిల్లా లో పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నాము : కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.**

తిరుపతిటౌన్, అక్టోబరు 08: పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలిపారు.

మంగళవారం ఉదయం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు తో ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లాలలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, అన్ని పనులు 14 నుంచి వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేయించి,సంక్రాంతి పండుగ లోగా పనులు





అన్నియు పూర్తి చేయించాలని కలెక్టర్లును ఆదేశించారు.

ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2500 కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలకు పూర్తి సిద్దంగా ఉన్నామని తెలిపారు. భూమి పూజ చేయాల్సిన అన్ని పనులను గుర్తించామని తెలిపారు. ప్రజాప్రతినిధులకు అందరికీ ప్రభుత్వం ద్వారా స్వాగతించి వారి షెడ్యూల్ ని తీసుకోవడం షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలకు సంబందించిన సమాచార బోర్డులను పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్స్, స్మశాన వాటికలు, నాలెడ్జ్ బోర్డ్స్, సి.సి. రోడ్లు, బి.టి రోడ్లు గుర్తించిన పనులకు రూ.74 కోట్లు మంజూరు చేసామని ఇంకా 25 కోట్లు మంజూరు చేయవలసి ఉందని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. తిరుపతి జిల్లాలో ఉపాది హామీ పనులలో భాగంగా వ్యక్తిగత పనులను కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ఫారంపాండ్స్ పనులు ఇప్పటికే టార్గెట్ పూర్తి చేసామని తెలిపారు. ప్రతి పంచయతీ కవర్ చేసుకొనే ఉద్దేశంతో అనిమల్ షెల్టర్స్ 2,3 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందని తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పెంచల్ కిషోర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, పంచాయతీ అధికారిణి శ్రీమతి సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, గ్రామీణ నీటి సరఫరా,పంచాయతీరాజ్ ఎస్ ఈ లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ మరియు సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి గరుడోత్సవ సేవకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.

**భక్తుల రద్దీ దృష్ట్యా పోలీస్ కంట్రోల్ రూమ్ లో సిసిటీవీ ఫుటేజ్ లను పరిశీలించి.. క్షేత్రస్థాయిలో భక్తుల సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ.**

**నాలుగు మాడవీధులలో కలియ తిరుగుతూ.. ఎప్పటికప్పుడు పోలీసులకు ఆదేశాలిస్తున్న జిల్లా ఎస్పీ.**


**అత్యవసర వాహనాలకు అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు.**

**ఘాట్ రోడ్లు, తిరుమలలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాలని ఆదేశాలు.**

**తిరుమల ఇన్నర్ రింగ్ రోడ్డు, ఎంట్రీ పాయింట్లు, గ్యాలరీలు తదితర ప్రాంతాలలో పర్యటించి.. పోలీస్ అధికారులకు కార్యాచరణ దిశా నిర్దేశం.**

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

తిరుమల, 8అక్టోబర్,మనం న్యూస్: శ్రీవారి బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవ సేవకు అనంతపురం రేంజ్ డీఐజీ షేముషి బాజ్ పాయ్ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ వారి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు సిబ్బందితో





భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీవారి గరుడోత్సవానికి అశేష సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకోవడంతో మాడవీధులలోని గ్యాలరీలకు భక్తులు సులభతరంగా వెళ్లడానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు ఇన్నర్ రింగ్ రోడ్డులో ఎంట్రీ పాయింట్లు వద్ద ఉన్న భక్తులను కూడా గ్యాలరీలకు పంపించె ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీ ఎక్కువ ఉన్న కారణంగా అత్యవసర వాహనాలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా రోడ్డు క్లియర్ గా పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ క్రమంలో ఇన్నర్ రింగ్ రోడ్డు లో ఉన్న భక్తులెవరికీ ఇబ్బంది కలగకుండా రద్దీని క్రమబద్ధీకరిస్తూ, ఎలాంటి ఘటనలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు.

ఘాట్ రోడ్లు, తిరుమలలో ఎక్కడా కూడా ట్రాఫిక్ జామ్ కాకుండా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, జిల్లా ఎస్పీ గారు స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ లో సిసిటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తూ, డ్యూటీలో ఉన్న పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలోకి వెళ్లి క్యూలైన్లు, ఎంట్రీ పాయింట్లు, మాడవీధులు, గ్యాలరీలు మొదలగు ప్రాంతాలలో పోలీసులతో మమేకమై భక్తుల రద్దీని క్రమబద్ధీకరించారు.. అవసరమైన ప్రణాళికను పోలీస్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ, అదనపు ఎస్పీలు రామకృష్ణ తిరుమల, శ్రీమతి సౌజన్య కంట్రోల్ రూమ్ ఇంచార్జ్, డీఎస్పీలు, సీఐలు, బందోబస్తు పోలీసులు పాల్గొన్నారు.

# 14 నుండి 20 వరకు పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు

**శంఖు స్థాపనకు గ్రామ పంచాయతీల వారీగా, ఎం ఎల్ ఏ ల వారీగా రోజు మ్యాప్ లను సిద్ధం చేయండి : ఉప ముఖ్యమంత్రి**

**జిల్లాలో గ్రామీణ రోడ్లు, పశు సంపద అభివృద్ధికి కృషి చేస్తున్నాం**

**జిల్లాలో పశు సంపద అధికంగా ఉన్నందున పశువుల షెడ్ లు ఎక్కువ శాతం మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఉంది : జిల్లా కలెక్టర్**

చిత్తూరు, అక్టోబర్ 08: రాష్ట్రంలో 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ %-% పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమం లో భాగంగా శంఖు స్థాపనకు గ్రామ పంచాయతీల వారీగా, ఎం ఎల్ ఏ ల వారీగా రోజు మ్యాప్ లను సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న పల్లె పండుగ %-% పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమ నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెడ్పి సిఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్ ఎస్ఈ శంకర్ నారాయణ,డ్వామా పిడి రవి కుమార్,డిపిఒ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ %-% పంచాయతీ వారోత్సవాలలో భాగంగా పెద్ద ఎత్తున భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమ వివరాలను శాసన సభ్యులకు ముందుగానే తెలియజేసి, రోజు వారీ కార్యక్రమాల రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల గోడల పై, కాంపౌండ్ వాల్ ల పై 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలను తెలిపేలా సిటిజన్ నాలెడ్జ్ బోర్డు ను ఏర్పాటు చేయాలన్నారు.

జిల్లాలో గ్రామీణ రోడ్లు, పశు సంపద అభివృద్ధి లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో 1,356 సిసి, 14 బిటి రోడ్ల నిర్మాణ పనులకు మంజూరు ఇత్తర్వులు ఇవ్వడం జరిగిందని, సాంకేతిక ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు జియో ట్యాగింగ్ కూడా చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. దీనితో పాటు జిల్లాలో పశు సంపద అధికంగా ఉన్నందున అధికంగా పశువుల షెడ్ లు మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని, గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ భవనాల సంఖ్య పెంచవలసి ఉందని ఉప ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు.



## ఆర్ టి సి వైస్ చైర్మన్‌ను సన్మానించిన కార్యక్రమం

**కంగుంది గ్రామస్తులు**



కుప్పం అక్టోబర్ 8 మనం న్యూస్: కుప్పం మండలం కంగుంది పంచాయతీ సంబంధించి రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ముని రత్నం ను కంగుంది పంచాయతీ తెలుగుదేశం నాయకులు పుష్పగుచ్చం సమర్పించారు ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు షరీఫ్, శివశంకర్ ,మాజీ సర్పంచ్ లోకనాథం మాజీ ఎంపిటిసి నాగరాజు, కె జి నాగరాజు ,మంజునాథ్,ఆర్ముగం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ వెంకటేష్ ,అశ్వత్, రమేష్,గణేష్, శ్యాం ప్రసాద్, నవీన్ ,కార్తీక్,శివప్పతదితరులు తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని శాసించేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్..!!

**బిడ్డల ఎదుగుదల తల్లిదండ్రులకు ఆనందం**

**ఘనంగా గ్రాడ్యుయేషన్ డే**



కురబలకోట, అక్టోబర్ 8, మనం న్యూస్ : బెంగళూరులోని అమృత ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి. సిఎస్సి బ్రాంచ్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నిటికన్నా అధునాతన కోర్సుగా పేరు పొందింది. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సు కూడా ఇదే. భవిష్యత్తులో ప్రపంచం ముఖ చిత్రాన్ని ఇది మార్చబోతోంది. పలు రంగాలపై దీని ప్రభావం కనిపించనుంది. ఇప్పటికే విదేశాల్లో ప్రాముఖ్యతను సంతరించుకుంది. దేశ విదేశాల్లో ఉద్యోగ అవకాశాలకు కొదవలేదు. బిడ్డలు ప్రయోజకులైతే తల్లిదండ్రులకు గర్వకారణం. ఇరిగేషన్ శాఖ మదనపల్లె కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ముద్రగిరి వెంకటరమణ, ఉపాధి హామీ పథకం కురబలకోట టెక్నికల్ అసిస్టెంట్ ఉషా కుమారి దంపతుల పెద్ద కుమారుడు ముద్రగిరి నితీష్ నారాయణ బెంగళూరులోని అమృత ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ బ్రాంచ్ సీఎస్సీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు విజయవంతంగా పూర్తి చేశారు. అక్కడ జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇతను చిన్నప్పటి నుండి చదువుల్లో రాణిస్తున్నాడు. తల్లిదండ్రులకు సంతోషంగా మారాడు. పదిలో 9.8 గ్రేడ్, ఇంటర్ లో 9.2 గ్రేడ్ మార్కులు సాధించారు. పలువురి మన్ననలు అందుకున్నారు. అంతేగాకుండా చదువు పూర్తికాగానే నితీష్ నారాయణకు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో రూ.7.62 లక్షల ప్యాకేజీతో మంచి ఉద్యోగం కూడా లభించింది. పట్టుదల, మంచి నడవడిక, క్రమం కలిగిన వారు ఏ రంగంలో నున్నా ఎంతటి స్థాయికైనా చేరుకోవచ్చు. నితీష్ నారాయణ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు అభినందించారు. కుమారుడు ప్రయోజకుడు కావడంతో ముద్రగిరి వెంకటరమణ, ఉషా కుమారి దంపతులను సహోద్యోగులు, బంధుమిత్రులు ప్రశంసించడంతో పాటు మెచ్చుకొంటున్నారు.

## కమ్యూనికేషన్ కంప్యూటింగ్ టెక్నాలజీ పై అవగాహన.



చంద్రగిరి అక్టోబర్ 8 మనం న్యూస్ : ఏ రంగంపేట మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో కమ్యూనికేషన్ మరియు కంప్యూటింగ్ టెక్నాలజీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 7,8 అక్టోబర్ 2024 న విజయవంతంగా ముగిసింది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పరిశోధకులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమల ప్రముఖులను ఆకర్షించింది. ఈ ఈవెంట్ కమ్యూనికేషన్ సిస్టమ్స్, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు 5%+, ×శీ, ూ×% మరియు కంప్యూటింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో తాజా పురోగతిపై దృష్టి సారించింది. డిజిటల్ కనెక్టివిటీ మరియు డేటా మేనేజ్మెంట్లో సంక్లిష్టమైన ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి సహకారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ ఈవెంట్ టెక్ ఎకోసిస్టమ్లో మరింత సహకారాన్ని పెంపొందించేలా అంచనా వేయబడింది.

ఈ కార్యక్రమంలో ఎం బి యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ రామరావు, ఎం బి యు చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్.వికాస్ సింగ్, ఎం బి యు రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి, ఇతర అతిథి శ్రీ. అనిందా బోస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, ఇంటర్ డిసిప్లినరీ అప్లైడ్ సైన్సెస్, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్, ఎనర్జీ, స్ప్రింగర్ నేచర్, లండన్, డాక్టర్ సామ్ గౌండర్, %=వీ×ు% యూనివర్సిటీ, ఆస్ట్రేలియా, డాక్టర్ కె. సృజన్ రాజు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలు.




ఈరోజు జరిగిన బహుమతి ప్రధానోత్సవం లో తెలుగుదేశం యువ నాయకులు తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయస్థాయి కి ఎన్నిక అయినా అండర్ 14 మరియు 17 బాల బాలికల కు బహుమతులు అందజేసారు. మధ్యప్రదేశ్లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో మెరుగ్గా రానిచ్చి ఆంధ్రప్రదేశ్ కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చాంపియన్షిప్ సాధించిన మొదటి స్థానం రెండవ స్థానం పొందిన జిల్లాలకు ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అండర్ 14 అండర్ 17 స్కూల్ గేమ్ సెక్రెటరీ ఎస్ బాబు, తిరుపతి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘు కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలు పట్టించుకోండి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 08,మనం న్యూస్.పట్టణం లోని 28వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి. గత 25 సంవత్సరాల మునుపు నిర్మించిన కాలువలు పూర్తిగా దెబ్బతినడంతో కాలువలో మురికి నీరు ఎటు పోకుండా నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. చిన్న పిల్లలు , వృద్దులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ రోగాల బారిన పడుతున్నారు. కాలనీలో పలు రోడ్లు ముళ్ళ పొదలతో దర్శనమిస్తున్నాయి. రోడ్లను వాడుకలోకి తీసుకొని రావలసిన అవసరం ఎంతైనా ఉంది. గత ప్రభుత్వంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల చేతివాటంతో కాలనీలో వికలాంగ పెన్షన్ లు, రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు డబ్బులు తీసుకొని దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు ఇప్పిచ్చినట్టుగా పలు ఆరోపణలు ఉన్నాయి. కాలనీ సమస్యల పై మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు

## మీరు ప్రాణాలు కోల్పోతే మాకేంటి?

# ప్రమాదాల బారిన పడితే మాకేంటి?



**మండల పరిధిలో జాతీయ రహదారి అధికారుల తీరు ప్రయాణికులకు శాపం**

**నత్త నడకన ఎక్స్ప్రెస్ హైవే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు**

**ఫలితంగా తరచూ రోడ్డు ప్రమాదాలు ప్రాణాలు కోల్పోతున్న ప్రయాణికులు**

గుడిపాల... మండలంలోని చిత్తూరు వేలురు జాతీయ రహదారి ఎం.సి.ఆర్ క్రాస్ నుండి గొల్లమడుగు వరకు గల జాతీయ రహదారి భారీ గుంతల మయంగా దర్శనమిస్తూ ప్రయాణికులకు వాహన చోదకులకు యమపాషాలుగా మారింది, ఈ రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతి, మరి అనునిత్యం వేలాది వాహనాలు ఈ మార్గం గుండా వెళుతూ ఉంటాయి, ఇక ప్రమాదాలైన ఇతర ఎమర్జెన్సీ అయినా గుర్తుకొచ్చేది వేలూరు నందు సి.ఎం.సి వైద్య సేవలు ఈ మార్గం గుండానే వెళ్లి పొందాల్సి ఉంటాది, ఈ మార్గంలో వెళ్తే గుంతలు కారణంగా అటు నుంచి అటే అని ప్రాణాలు కోల్పోతున్న వారెందరో, కాస్త దూరమైన రాణి పేట సిఎంసి క్యాంపస్ ఆసుపత్రికి వెళ్లాం అన్నా బొమ్మసముద్రం నందు రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా గత ఆరు నెలలుగా వాహన మళ్లింపు పక్క గ్రామాల వైపు చేయడంతో పరిస్థితి మరింత ధ్యానంగా తయారైంది అంబులెన్స్ సర్వీసులు ఇతర వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారి దుస్థితి చిన్న చిన్న ఆర్ అండ్ బి రోడ్ల కంటే దుర్భరంగా మారింది, మరి వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుంది, రోడ్లపై గుంతలు కోతలతో ఆ రహదారిలో ప్రయాణించాలంటేనే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు అంతేకాకుండా రహదారి పుణ్యమా అంటూ తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి, అంతేకాకుండా పాత రహదారులు మరమ్మతులకు నోచుకోపోగా కొత్తగా జరుగుతున్న రహదారి పనులు మరింత నత్తనడకన సాగుతున్నాయి, ఇంత దీన పరిస్థితికి రహదారులు చేరుకున్నప్పటికీ సంబంధించిన అధికారుల తీరు ప్రయాణికుల ప్రాణాలు కోల్పోతే మాకేంటి గాయాల పాలైతే మాకేంటి అనే లెక్కలో ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి భవిష్యత్తు ప్రమాదాల నివారణ కోసం రహదారిని మరమ్మతులు చేయాలని వాహన చోధకులు పలువురు కోరుకుంటున్నారు.

నత్త నడకన ఎక్స్ప్రెస్ హైవే రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు... మండల పరిధిలో చీలాపల్లి సిఎంసి నుండి జరుగుతున్న ఎక్స్ప్రెస్ హైవే పనులు మరియు నంగమంగళ రైల్వే గేట్ వద్ద జరుగుతున్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు మరింత నత్తనడకన సాగుతూ ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుంది ఎక్స్ప్రెస్ హైవే పనులు జరుగుతున్న ప్రదేశాలలో రోడ్లు డైవర్షన్ వాహన రాకపోకలకు సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా పోవడం డైవర్షన్ల వద్ద రాత్రి సమయాలలో సరైన స్టిక్కర్లు లేకుండా తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అయితే అక్కడ నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు అదేవిధంగా నంగమంగళం వద్ద రైల్వే బ్రిడ్జి పనులు కారణంగా చెన్నై వైపుగా వెళ్లే వాహనాలను దారి మళ్లించి పక్కనే ఉన్న గ్రామాల మీదుగా వాహనాలు రాకపోకలు చేయాల్సింది ఉంది అయితే ప్రత్యామ్నాయ రహదారి ఐదు కిలోమీటర్ల మేర వెళ్ళవలసి ఉండగా ఆ ప్రతి అన్నయ్య దారిలో గుంతలు రాళ్లతో మరింత దుర్భరంగా ఉంది కనీసం ఎదురెదురుగా వాహనాలు వచ్చినట్లయితే పరిస్థితి అంతే రహదారి పనులు జరుగుతున్నప్పుడు వాహనదారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ రహదారి కల్పించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది అయితే సదరు కాంట్రాక్టర్లు ఇదంతా గాలికి వదిలేశారు ఇంత తంతు జరుగుతున్నప్పటికీ చర్యలు తీసుకోవలసిన నేషనల్ హైవేస్ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తుండడం జరుగుతుంది ఇప్పటికైనా వీటి మీద దృష్టి సారించాలని వాహనదారులు కోరుకుంటున్నారు

ఫోటో రైట్ అప్... గుడిపాల 01.. గుంతల మయంగా దర్శనమిస్తున్న జాతీయ రహదారి

# పాకాల గ్యాస్ యాజమాన్యం పై తహశీల్దార్ కు పిర్యాదు

పాకాల, అక్టోబర్ 8, మనం న్యూస్: పాకాల మండల కేంద్రంగా గత 25 ఏళ్లగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్యాస్ యాజమాన్యం పాకాల మండల పరిసర ప్రాంతంలో గ్యాస్ వినియోగదారుల నుంచి %జుఖ్జ% పేరుతో 60 నుంది 100రూపాయలు వరకు ప్రతి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులకు ఎటువంటి రసీదు లేకుండా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. వినియోగదారులు ఆ యొక్క సొమ్ముకు రసీదు రూపంలో ఇమ్మని అడగడంతో అందుకు యాజమాన్యం వారు రసీదు దీనికి ఇవ్వబడదు అని చెప్పి %జుఖ్జ% వేలు ముద్ర పెట్టకపోతే మీకు ఉచిత గ్యాస్ రాదు అని మభ్యపెట్టి 60నుంచి 100రూపాయలు వరకు వసూలు చేస్తూ వినియోగదారులందరినీ మోసం చేస్తున్నారు. ఇది కాకుండా వినియోగదారుడికి సిలిండర్ ఇచ్చిన ప్రతిసారి అదనంగా



35రూపాయలు నుంచి 40 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు అదే కాకుండా గ్యాస్ ఇన్సూరెన్స్ పేరుతో అదనంగా ఇప్పటికే 200 రూపాయలు వినియోగదారుల నుంచి వసూలుకు పాల్పడి ఉన్నారని, అసలు ప్రభుత్వం నిర్ణయించిన ధర 839 రూపాయలు మాత్రమే. కావున పాకాల మండల తహశీల్దార్ నిత్యానంద బాబుకు వినియోగదారుల కు జరిగిన కష్టాన్ని నష్టాన్ని అర్జీ రూపంలో విన్నవించడం జరిగినది ఈ కార్యక్రమంలో జనార్ధన్ నాయుడు గాంధీనగర్ గ్రామస్తులు, మరియు వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు పి ముని ప్రభాకర్, చిత్తూరు డివిజన్ అధ్యక్షులు కలికిరి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

# శాప్ లో విప్లవాత్మక మార్పులు



**క్రీడారంగంలో పీపీపీ విధానంపై ప్రత్యేక దృష్టి**

**తిరుపతి జిల్లా కలెక్టర్ తో శాప్ ఛైర్మన్ సమీక్ష**

తిరుపతి: ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) క్రీడారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తుందని ఏపీ శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతి కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ ను తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ తో కలిసి శాప్ ఛైర్మన్ రవినాయుడు కలెక్టరేట్లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని క్రీడారంగంపై కలెక్టర్ తో సమీక్షించారు. ముందుగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ క్రీడారంగంలో ఐఎఎస్, ఐపీఎస్ ల పాత్ర కీలకమని, తిరుపతి జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి మీ సహకారం అవసరమని కలెక్టర్ ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి పెద్దపీట వేస్తుందని, దానిలో భాగంగా విద్యాశాఖామంత్రి లోకేష్ పీపీపీ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. క్రీడలకు అనుకూలంగా ఉన్న తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం ఏరియాల్లో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలనేది శాప్ లక్ష్యమన్నారు. అలాగే ఖేలో ఇండియా నిధులను ఏపీ క్రీడారంగానికి అధికంగా వినియోగించాలనేది సీఎం చంద్రబాబు ఉద్దేశ్యమని, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో మన రాష్ట్రం నుంచి కూడా క్రీడాకారులు పాల్గొనేలా క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం ఉన్నారన్నారు. తిరుపతి జిల్లాలో శాప్ కు 38ఎకరాలు అవసరముందని, ముఖ్యంగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సును అభివృద్ధి చేసేందుకు స్మార్ట్ సిటీ నుంచి కూడా నిధులను కేటాయించాలని కోరారు. తిరుపతి జిల్లాను కబడ్డీ, హాకీ క్లబ్ గా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్ భావిస్తున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం తిరుపతి స్పోర్ట్స్ విలేజీకి 145 ఎకరాలు కేటాయిస్తే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భూమిని లేఅవుటుగా మార్చి అమ్మేసిందన్నారు. అలాగే తిరుపతిలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటుకు టీడీపీ ప్రభుత్వం క్రీడాకారులకు ఇచ్చిన భూములు నిరుపయోగంగా ఉన్నాయని, అకాడమీల ఏర్పాటుకు చర్యలు తీసుకునేలా ఆదేశించాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు కలెక్టరును కోరారు.

**మోడల్ సెంటర్లను ఎంపిక చేయండి...**

సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ యువతను క్రీడలవైపు ప్రోత్సహించేందుకు శాప్ ఛైర్మన్ పదవి దోహదపడుతుందని రవినాయుడిని అభినందించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ సెంటర్లను తీర్చిదిద్దాలని సూచించారు. క్రీడల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో శాప్ కూడా కీలకంగా వ్యవహరించాలన్నారు. అలాగే క్రీడారంగానికి సమకూర్చాల్సిన నిధుల విషయంలోనూ పూర్తి సహకారమందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగు యువత అధికార ప్రతినిధి తోట వాసు, తెలుగుయువత రాష్ట్ర నాయకులు రంజిత్ నాయుడు, శ్రీరాం బాబీ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీ, సమన్వయకర్తల సమావేశం

**తిరుపతి లోని పీఎల్ఆర్ కన్వేషన్ సెంటర్లో పార్టీ సమావేశం**

చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశంహాజరైన ఎంపీ శ్రీ గురుమూర్తి, ఎమ్మెల్సీ శ్రీ సిపాయి సుబ్రమణ్యం, మాజీ ఎంపీ శ్రీ ఎన్ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలుఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై సమావేశం లో చర్చరానున్న రోజుల్లో పార్టీ లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చ లపార్టీ కోసం నిత్యం శ్రమిస్తున్న కార్యకర్తలకు, నాయకులను గుర్తించి పార్టీ లో వివిధ పదవుల ఇవ్వాలని నిర్ణయం





# స్మార్ట్ మీటర్లపై అవగాహన అవసరం



**ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు**

తిరుపతి, అక్టోబరు 8: విద్యుత్ వినియోగదారులు స్మార్ట్ మీటర్లపై అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం వుందని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. తిరుపతిలో ఎపిఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ మీటర్లపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ పరిధిలో వాణిజ్య, పారిశ్రామిక సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో వినియోగదారులను చైతన్యవంతం చేసేందుకు వీలుగా గోడపత్రిక, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ హెచ్ టి సర్వీసులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. భవిష్యత్తు స్మార్ట్ మీటర్లదేనని, స్మార్ట్ మీటర్ల వినియోగానికి వినియోగదారులు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల ద్వారా వినియోగదారులు ఎప్పటికప్పుడు వినియోగాన్ని తెలుసుకోవచ్చని, విద్యుత్ పొదుపు ద్వారా బిల్లును ఆదా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు (ఎఫ్ఎసి) పి. అయుబ్ఖాన్, వై. లక్ష్మీనరసయ్య, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. వేణుగోపాల్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్ర ప్రసాద్, ఆదాని సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య ఏపీఎం రవిని కలసిన కీరమంద టిడిపి నాయకులు.

బంగారుపాళ్యం అక్టోబర్ 8. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం కీరమంద గ్రామానికి చెందిన రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ మెంబర్, మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో, బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య ఏపిఎం రవిని మంగళవారం కలసి శాలువాలు కప్పి మర్యాదపూర్వకంగా బంగారుపాళ్యం మండల మహిళా సమైక్య కార్యాలయం నందు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ, తమ గ్రామంలోని మహిళా డ్వాక్రా సంఘాలకు అధిక మొత్తంలో డబ్బులు ఇచ్చి, పేద కుటుంబాలు లేకుండా ప్రతి ఒక్క సంఘ మహిళను ఆదుకోవాలని ఏపీఎం రవిని కోరారు. ఈ విషయంపై ఏపిఎం రవి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులను డ్వాక్రా సంఘాలకు తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్క డ్వాక్రా మహిళ సంఘ పొదుపులను ప్రతి ఒక్క నెల చెల్లించుకుంటూ, తాము తీసుకున్న డబ్బులను సకాలంలో చెల్లిస్తే, మరింత అభివృద్ధికి తోడ్పాటు తీసుకుంటామని ఏపిఎం రవి తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కే శ్రీనివాసులు, తన అనుచర గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పశువులకు వైద్య చికిత్సలు డాక్టర్ సుబ్రహ్మణ్యం



మనం న్యూస్ సదుం అక్టోబర్ 8: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం తాటిగుంటపాళ్యం పంచాయతీ పరిధిలోని యరగుంట్లపల్లిలో మంగళవారం పశువుల డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధులు, సీజనల్ వ్యాధుల పైన రైతులకు అవగాహన కల్పించారు అనంతరం పశువులకు నట్టల నివారణ మందులను పిచికారీ చేసి మినరల్ మిక్సర్, పలురకాల మందులను పంపిణీ చేసారు ఈసందర్భంగా టీడీపీ నాయకులు వెంకటరమణారెడి, మునిరెడ్డి పలువురు గ్రామస్తులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ను దుశాలువతో సత్కరించారు ఈకార్యక్రమం సిబంధి,పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చౌడేపల్లిలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు

చౌడేపల్లి అక్టోబర్ 8 మనం న్యూస్: స్థానిక ఐకెపి భవనంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా న్యాయవాదులు వెంకటరమణ రమేష్




బాబులు ప్రసంగిస్తూ నేటి బాలికలే రేపటి తల్లులని సమాజంలో పురుషుడితో పాటు స్త్రీకి సమాన హక్కులు ఉంటాయన్నారు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్క మహిళ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు అంతేకాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ప్రభుత్వం మహిళలకు అందించే సదుపాయాలను నిరుపేద మహిళలకు అందేలా కృషి చేయాలన్నారు మహిళలపై లైంగికముగా వేధించకుండా ఉండేందుకు దిశ పోలీసు స్టేషన్లు ఉన్నాయన్నారు మహిళలు తమ ఆడబిడ్డలను ఉన్నత విద్యను అభ్యసించి అభివృద్ధి చెందేట్టుగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ బాల్య వివాహాలు పోస్కో చట్టం వరకట్న నిషేధం వంటి వాటిపై అవగాహన కలిగించారు ఇలాంటి వాటిలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి న్యాయస్థానం ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమించి కేసులు విచారిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హనుమంతు నాయక్ ఐకెపి ఎపిఎం సుబ్రహ్మణ్యం సిబ్బంది మహిళలు పాల్గొన్నారు

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



శాంతిపురం,అక్టోబర్ 8 మనం న్యూస్: శాంతిపురం మండల పరిధిలోని కడపల్లి,కదిరిఓబనపల్లి, పాకంపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి మాట్లాడుతూ అధునాతన,సాంకేతిక ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు.పంటలలో చీడపీడల నివారణ కొరకు తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు వివరించారు. ఏడిఏ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, ప్రతి రైతు కుటుంబంలో పెరటి తోటలు పెంచకోవడం చాలా అవసరమని రైతులకు తెలిపారు. సెరికల్చర్ ఎస్ఓ రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ పట్టు పరిశ్రమ శాఖ ద్వారా అందించే సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం గ్రామాల్లోని పలు రకాల పంటలను అధికారులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది గోవర్ధన్,నవీన్,జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది మునెమ్మ ,రైతులు పాల్గొన్నారు.

## దారి లేక రైతులకు ఆగచాట్లు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 08,మనం న్యూస్. తొట్టంబేడు నాయుడు పేట రేణిగుంట జాతీయ రహదారి ఏర్పాటు చేసిన మెగా కంపెనీ నిర్లక్ష్యం వల్ల అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.తొట్టంబేడు మండలంలోని లింగమనాయుడు పల్లి సమీపంలో రోడ్డు వేసేందుకు కాలువలు, పైపులు తవ్వేసిన మెగా కంపెనీ తిరిగి వాటిని ఏర్పాటు చేయకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లింగమనాయుడు పల్లి సమీపంలో జాతీయ రహదారి ఆనుకుని రైతుల పంట పొలాల్లోకి సాగునీరు వెళ్లేందుకు రైతులు కాలువ ఏర్పాటు చేసుకున్నారు. కాలువను అనుకుని లింగమ నాయుడు పల్లి పొలానికి వెళ్లేందుకు రోడ్డును రైతులు ఏర్పాటు చేశారు. మెగా కంపెనీ జాతీయ రహదారి నిర్మించేటప్పుడు రైతులు ఏర్పాటు చేసుకున్న కాలువను రోడ్డును తవ్వేశారు. తిరిగి అక్కడ కాలవ, రోడ్డు ఏర్పాటు చేయడం విస్మరించారు. దీంతో రైతులు పొలాలకు వెళ్లేదుంకు రోడ్డు లేక అవస్థలు పడుతున్నారు. కాల్వ సైతం పూడిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మెగా యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి పోలాల్లోకి వెళ్ళడానికి రోడ్డును, పంట కాలువను బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రోడ్డు భద్రతా చర్యలు సకాలంలో చేపట్టాలి: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు, హైస్కూల్ లలో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండిరగ్‌లో వున్నట్లు డిటిసి తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టెకన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయరహదారిపై ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని, హైవే ఎంట్రన్స్, ఎగ్జిట్స్ పాయింట్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వాహనదారులు హెల్మెట్లు ధరించేలా చూడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్స్ పాయింట్లు వద్ద సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖ కూడళ్ల వద్ద హోర్డింగ్‌లు, బ్యానర్లు లేకుండా చూడాలని, ఎవరైనా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లలో అవసరమైనచోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అన్నిచోట్లా లైట్లు తప్పకుండా పనిచేసేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 350మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ప్రమాదాలకు కారణాలను క్షుణ్ణంగా తెలుసుకుని భవిష్యత్‌లో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని రోడ్డుభద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అధిక లోడుతో వెళుతున్న ఆటోలను కట్టడి చేయాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఆటోల్లో తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు%-%తడ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న 6 లైన్ల రహదారికి అనుసంధానంగా సర్వీసురోడ్లను కూడా ప్రతిపాదించాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. వాహనదారులు విశ్రాంతి తీసుకునేలా హైవేపై ఎంపిక చేసిన ప్రదేశాల్లో 5 నుంచి 10 ఎకరాల స్థలంలో పెట్రోలు బంకు, డ్రైవర్ల విశ్రాంతి గదులు, హొటళ్లు, పార్కింగ్ (వే సైడ్ అమినిటీస్) మొదలైన సౌకర్యాలు అన్ని ఒకేచోట కల్పించేలా కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గత సమావేశంలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను త్వరగా ఏర్పాటుచేసి పోలీసు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ-డార్ ఆన్‌లైన్ సిస్టంలో అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా డేటా ఎంట్రీ పూర్తిచేయాలని, అన్ని హాస్పిటల్స్‌లో ఇందులో నమోదయ్యేలా చూడాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. ఈ డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడిన వారికి గుడ్ సమ్మరిటన్ అవార్డులు అందించాలని, ఆగస్టు 15, జనవరి 26 వేడుకల్లో కూడా వారిని సత్కరించేలా ప్రతిపాదించాలని సూచించారు. ఇటీవల గవర్నర్ పర్యటన సందర్భంగా తొలగించిన స్పీడ్ బ్రేకర్లు మళ్లీ ఏర్పాటుచేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేయాలని సిటీ ప్లానర్‌కు సూచించారు.

ఈ సమావేశంలో డిటిసి చందర్, ఆర్‌టివోలు శ్రీచందన, సుధాకర్‌రెడ్డి, నాగలక్ష్మి, డిఎస్పీ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ అధికారులు విద్యాసాగర్, సుడాన్ సు, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, డిపివో శ్రీధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు కొండా శేఖర్‌రెడ్డి, ఒమ్మిన సతీష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# 14వ తేదీ నుంచి లపల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు



నెల్లూరు, మనం న్యూస్: రాష్ట్రంలో ఈనెల 14వ తేదీ నుండి 21వ తేదీ వరకు పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలను ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. పల్లె పండుగ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చెక్ డ్యాములు, వాటర్ షెడ్లు, నీటి కుంటలు, సిమెంట్ రోడ్లు, సిమెంట్ డ్రైన్లు, పంటకాలువలకు సంబంధించిన పనులను చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు జాతీయ ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టాలన్నారు. పల్లెపండుగ పంచాయతీరాజ్ వారోత్సవాల్లో జాతీయ ఉపాధి హామీ పనులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేపట్టాలన్నారు. పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలలో చేపట్టే పనులన్నీ కూడా నాణ్యతతో చేపట్టాలని ఆయన సూచించారు. పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన పనులన్నీ కూడా జనవరి నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పల్లె పండుగ పంచాయతీ రాజ్ వారోత్సవాలు కార్యక్రమాల్లో చేపట్టే పనులన్నింటిని కూడా గ్రామ పంచాయతీలో ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పల్లె పండుగ పంచాయతీరాజ్ వారోత్సవాలను ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు నిర్వహించ డానికి చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 57.73 కోట్ల రూపాయలతో ఒక వెయ్యి తొమ్మిది పనులు చేపట్టడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో పనులు చేపట్టడానికి ఇసుక మరియు సిమెంట్ కొరతలేదని ఆయన చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులన్నీ జనవరి నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, పంచాయతీరాజ్ ఎస్.ఇ అశోక్ ,జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ వెంకటరమణ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# కావలి ప్రభుత్వ వైద్యశాలలో కార్పొరేట్ కు ధీటుగా వైద్య సేవలు



**అరుదైన శాస్త్ర చికిత్సతో తల్లి బిడ్డ క్షేమం**

**వైద్యులను, సిబ్బందిని అభినందించిన కమిటీ డైరెక్టర్లు, సూపర్నెంట్**

కావలి, మనం న్యూస్, అక్టోబరు 08: కావలి పరిసర ప్రాంత ప్రజలకు నమ్ముకుని వచ్చిన వారందరికీ కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా కావలి ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు అందించబడుతున్నాయని ఏరియా వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాల సమావేశ మందిరంలో విలేకరులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైద్యులు, అలాగే సిబ్బంది, హాస్పటల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల కమిటీ సభ్యులు చాలా రామకృష్ణ మాట్లాడుతూ కావలి ప్రభుత్వ వైద్యశాలలో ఇటీవల కాలంలో అరుదైన వైద్య శాస్త్ర చికిత్సలను వైద్య బృందం చేపడుతూ కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రజలకు మంచి వైద్యాన్ని అందించడం సూపర్ నామం అన్నారు. వారి సేవలను ఆయన కొనియాడారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాలతో ప్రజలకు మంచి వైద్యం అందించే దిశగా ఈ వైద్యశాలను ముందుకు తీసుకువెళ్లాలనే సదుద్దేశంతో కమిటీ సభ్యులను ఏర్పాటు చేసి నిర్విరామంగా పర్యవేక్షణలో ఉంచారు అన్నారు. ఎమ్మెల్యే తమపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవలు అందించే భాగ్యం తమ కమిటీ సభ్యులకు దక్కిందన్నారు. ఇంకా మంచి సేవలను ప్రజలకు అందించి ఎమ్మెల్యేకు, అటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని తెలిపారు. జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. తమ కమిటీ సభ్యులు ఈ ప్రభుత్వ వైద్యశాలపై పర్యవేక్షణ చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఆయా రకాల మార్పులు చేర్పులతో కూడిన సేవలను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు అందిస్తున్నామన్నారు. ఇంతటి మెరుగైన శాస్త్ర చికిత్సలు అందిస్తున్న వైద్యులకు, సిబ్బందికి వారు అభినందనలు తెలియజేశారు. వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్స చేసి తల్లి బిడ్డను కాపాడారని తెలిపారు. ఇదే శాస్త్ర చికిత్స కార్పొరేట్ హాస్పిటల్స్ లో చేస్తే 80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. అలాంటిది ప్రభుత్వ వైద్య సేవల ద్వారా బాధితురాలు పొందడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ గతం కంటే మెరుగైన స్థితిలో వైద్య బృందం సాహసాలతో కూడిన శాస్త్ర చికిత్సలను అందించి హాస్పటల్ కు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కృషి చేస్తున్న వైద్యులను సిబ్బందిని ఆమె అభినందించారు. ఇటీవల కాలంలో గైనకాలజీ విభాగంలో డెలివరీ కేసులు అత్యధికంగా చేయడం జిల్లాలో తమదైన స్థానాన్ని కైవసం చేసుకోవడంలో వైద్యులు సిబ్బంది సహకారం ఎంతైనా కృషితో కూడిందన్నారు. ఇటీవల డెలివరీ కేసులు చేస్తున్నప్పుడు అనేకం సిస్టు(గడ్డలు)లతో కూడిన సందర్భాలు ఉన్న కేసులు తమ వైద్య బృందం అవలీలగా చేశారన్నారు. అందులో భాగంగా నిన్నటి దినం 9వ నెల జరుగుతున్న గర్భవతి శైలజ భర్త తిరుపతి వీరి కి అరుదైన శాస్త్ర చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఈ గర్భవతికి కడుపులో బిడ్డతో పాటు మరో సిస్ట్ అనగా గడ్డ కనిపించిందన్నారు. 25 లి 15 సెంటీమీటర్లు వ్యాసంతో కూడిన సిష్టు ఆమె గర్భంలో బిడ్డ ప్రక్కనే ఉండటం గుర్తించామన్నారు. ఎట్టకేలకు వైద్య బృందం సాహసోపేతమైన ధైర్యతో శస్త్ర చికిత్స చేసి బిడ్డను బయటికి తీశామన్నారు. అనంతరం ఆమె కడుపులోని శిష్టును తొలగించామని తెలిపారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆమె తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్యశాలపై నమ్మకంతో ముందుకు వచ్చి వైద్యం పొందాలని, అలాగే వైద్యులకు సిబ్బందికి సహకరిస్తూ మెరుగైన వైద్య సేవలు ప్రజలు పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రమీల, హాస్పటల్ కమిటీ సభ్యులు చవల రామకృష్ణ, పొబ్బ సాయి విఠల్, ఎటురి శివకుమార్, ఆత్మకూరు నాగలక్ష్మి ,

కావలి ఏరియా ఆసుపత్రి లో అరుదైన శస్త్రచికిత్స చేసిన గైనకాలజీ విభాగం వైద్యులు డాక్టర్ వెంకటలక్ష్మి, డాక్టర్ మాధవి లత, డాక్టర్ ప్రియాంక, నర్సింగ్ విభాగం సూపర్నెంట్ లక్ష్మి ప్రసూన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇతర రాష్ట్రాల పురసేవల అధ్యయనంలో నెల్లూరు కమిషనర్

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్):దేశంలోని ఇతర రాష్ట్రాల్లో సమర్థవంతంగా నిర్వహిస్తున్న పురపాలక సేవలను అధ్యయనం చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించుటకు గాను నివేదిక అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల బృందంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఎమ్. సూర్యతేజ పాల్గొన్నారు. “బెస్ట్ ప్రాక్టీసెస్ అధర్ స్టేట్స్” కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి జరుగుతున్న ఈ అధ్యయన బృందంలో సభ్యునిగా ఆయన తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని ఆదర్శ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను సందర్శించనున్నారు. ఆయా పట్టణ, పురపాలికలలో తాగునీటి సరఫరా, వ్యర్థాల సేకరణ, రోడ్లు, డ్రైను కాలువలు, భూగర్భ డ్రైనజీ,మరుగుదొడ్లు, ప్లానుల మంజూరు,ఇతర మౌళిక సదుపాయాల నిర్వహణలతో పాటు పన్నుల వసూళ్ళ విధానాలను 5 రోజుల పాటు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు.

## కావలి ఆర్డీవోను కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి





కావలి, మనం న్యూస్, అక్టోబరు 08: నూతనంగా బాధ్యతలు చేపట్టిన కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి యం వంశీకృష్ణ ను కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులతో కలసి ఆర్డిఓ ను కలిసి పలు అంశాలపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వెంట పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## నిరుపేద రైతులకు అన్యాయం తలపెడితే సహించం..

కందుకూరు నియోజకవర్గంలో భూమి లేని నిరుపేద రైతులకు 20 ఏళ్ళ క్రితం, అంతకు ముందు ఇచ్చిన పట్టాలను ఇప్పటి రెవెన్యూ అధికారులు వెరిఫికేషన్ పేరుతో రిజెక్ట్ చేస్తూ పై అధికారులకు నివేదికలు పంపిస్తున్నారు. ఈ తతంగంలో అధికార పార్టీ నాయకుల కుట్ర దాగి ఉందని స్పష్టమవుతున్నది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేనీ పేద వర్గాలను వేధించడం కోసం పట్టాల వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టారన్నది వాస్తవం. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా పట్టాల వెరిఫికేషన్ పేరుతో తమకు అనుకూలం కాని నిరుపేద రైతులను ఆర్థికంగా దెబ్బ కొట్టడం కోసం అధికార పార్టీ నాయకులు నడిపిస్తున్న వ్యవహారాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. అసైన్మెంట్ పట్టాలు పొంది 20 ఏళ్ళకు పైగా భూములను సాగు చేసుకుంటున్న పేద రైతులకు శాశ్వత భూహక్కు కల్పించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం 596 జీవో తెచ్చింది. దాని ప్రకారం కందుకూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలోని రికార్డులను అప్పటి అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ఫ్రీ హోల్డ్ పట్టాలుగా నిర్ధారించి నోటిఫై చేయడం జరిగింది. కానీ ఇప్పుడు వాటినే రీవెరిఫికేషన్ పేరుతో కనీసం రెండు ఆధారాలైనా చూపించాలంటూ అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయడం విడ్డూరంగానూ.. వింతగాను ఉంది. రాజకీయ ఒత్తిళ్లకు అనుగుణంగా ఫ్రీ హోల్డ్ పట్టాలను రద్దు చేయడానికి అనుకూలంగా రికార్డులను తయారు చేస్తున్నారు. దీనివల్ల కందుకూరు నియోజకవర్గంలో సుమారు 3 వేల ఎకరాలకు ఫ్రీ హోల్డ్ రైట్స్ పొందిన పేద రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. ఆ భూమ్మీద నిరుపేదలు శాశ్వత యాజమాన్యపు హక్కులను కోల్పోతారు. రాజకీయాలకతీతంగా నిరుపేదలందరూ లబ్ధి పొందాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం 596 జీవో ను జారీ చేస్తే.. రాజకీయ కక్షసాధింపుకు దానినే వాడుకోవాలని ఇప్పటి నాయకులు కుట్ర పన్నడం సహించరాని విషయం. కొందరు నాయకుల మెప్పు పొందడం కోసం అధికారులు వింత పోకడలతో అరాచకాలకు తెర తీస్తున్నారు.. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అవసరమైతే న్యాయస్థానం తలుపులు తట్టి రైతుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని.. అటువంటి పరిస్థితులు తలెత్తకుండా సమస్యను సామరస్యంగా, రైతాంగానికి మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఇట్లు: వలేటివారిపాలెం నాయకుడు ఇంటూరి హరిబాబు, కందుకూరు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు గంగవరపు వెంకటరావు , ఇంటూరి మాధవరావు, తొట్టెంపూడి శ్రీనివాసులు , కుమ్మరి బ్రహ్మయ్య లు , కూనం రామకృష్ణ లు.

## మాగుంట కుటుంబ సభ్యులకు కెవిపి పరామర్శ



మాగుంట కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ సభ్యులు కెవిపి రామచంద్రరావు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మంగళవారం పరామ ర్శించారు. మాజీ పార్లమెంట్ సభ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు మాగుంట పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. నెల్లూరు సరస్వతీ నగర్‌లోని మాగుంట నివాసంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి కెవిపి రామచంద్రరావు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, వారి కుటుంబ సభ్యులను కెవిపి రామచంద్రరావు, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరామర్శించారు. మాగుంట పార్వతమ్మతో ఉన్న అనుబంధాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.